17న ప్రభుత్వ సెలవు
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలోని హుస్నాబాద్,గజ్వేల్, సిద్దిపేట డివిజన్‌లోని అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, దూళ్‌మిట్ట, మద్దూరు, చేర్యాల, కొమురవెల్లి, కొండపాక, కుకునూర్‌పల్లిలో ఈనెల 17న జరిగే మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయా మండలాల్లోని గ్రామాలల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు,విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి తెలిపారు.సోమవారం ఆమె మాట్లాడుతూ ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో ఓటర్లు తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెల 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌లో ఓటర్లు విధి పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఆర్డీవో జయచంద్రారెడ్డి

వెల్దుర్తి, డిసెంబరు 15, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల మూడోదశ నిర్వహణలో భాగంగా సోమవారం తుప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి వెల్దుర్తి, మాసాపేట మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సమావేశం మందిరంలో రిట ర్నింగ్ అధికారులు, జోనల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రెటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సిబ్బంది అందరూ సమన్వ యంతో పని చేయాలని ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సిబ్బంది హాజరు శాంతి భద్రతల అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా. ప్రశాంతంగా జరగాలంటే ప్రతి ఒక్కరు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో జై చంద్ర రెడ్డి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో ఉమాదేవి. అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

శివ్వంపేట, డిసెంబరు 15(ప్రభాతవార్త): ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని మెదక్‌జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం మండలంలోని జెఎస్ఆర్ ఫంక్షనల్‌లో ఏర్పాటుచేసిన ఎన్ని కల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకొని, బంధనలను పాటించాలని ఉద్యోగులను ఆదేశించారు. కార్య క్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసీల్దార్ కమలాద్రి, ఎంఈఓ బుచ్చానాయక్, ఎన్నికల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి....

మెదక్ ప్రభాతవార్త ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త: శత శాతం ఓటింగ్‌లో ప్రజలు పాల్గొ నాలని, పంచాయతీ ఎన్నికల పోలింగ్ శాతంలో రాష్ట్రంలో 5 స్థానంలో మెదక్ జిల్లా ఉందని, మూడో విడత ఎన్నికలలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలందరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే..మూడవవిడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలనీ. అన్నారు. ఈనెల 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే మండలా ల్లో... నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం శివంపేట్, వెల్దుర్తి, మాసాయిపేట్. మండలాల్లో అత్యధికంగా ప్రజలు పాల్గొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. మొదటి విడతగా మొదటి విడతలో 88.56 శాతం రెండో విడత 88.80 శాతం కలెక్టర్ నమోదయిందని వివరించారు

మూడవ విడత పోలింగ్‌కు సిబ్బంది కేటాయింపు

మాట్లాడుతున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 15, ప్రభాతవార్త: గ్రామ పంచా యతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల్లో పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్‌రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్లోని జిల్లా కలె క్టర్ చాంబర్‌లో నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపిం చారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సిన గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డుస్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వ ర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఒలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. అదేవిధంగా మైక్రో అబ్జర్వర్లను ర్యాండ మేషన్ ద్వారా కేటాయించారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మ్యాన్‌పవర్ నోడల్ అధికారి, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సామిగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉమాహారతి

మనూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త: ఈ నెల 17న జరగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సోమ వారం సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. సామాగ్రి పంపిణీలో తొందరపాటు వద్దని, క్రమపద్ధతిలో సిబ్బందికి అందించి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు వాహనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంపిణీ కేంద్రం అధికారులకు సబ్ కలెక్టర్ పలు సూచనలు చేశారు.

పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

సిర్గాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేం ద్రాన్ని ఎంపిడిఓ శారద, తహసీల్దార్ కిరణ్‌కుమార్ సోమవారం పరిశీ లించారు. ఈ నెల 17న జరుగనున్న 3వ విడత పంచాయితీ ఎన్నికలను పురష్కరించుకుని మండలంలో 6 జోన్లు, 6 మంది జోన్ అధికారులను, 21మంది పిలోలు బాధ్యతలు నిర్వహిస్తారని ఎంపిడిఓ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ శారద పేర్కొన్నారు.

మెలిగిరిపేట బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నాగిరెడ్డి సస్పెన్షన్

సదాశివపేట, డిసెంబరు 15 (ప్రభాతవార్త): మండల పరిధిలోని మెలిగిరిపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ, కార్యకర్తలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోముల నాగిరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు మండల అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. ఎన్నికల్లో పోటీచేయించడానికి నిర్ణయించి, నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసిన మోముల నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగి, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కార్యకర్తలకు తెలియకుండా నామినేసన్ విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలకు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, పార్టీకి మోసం చేయడం వల్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురయ్యారని, అందువల్ల మోముల నాగిరెడ్డి, అతని కుమారుడు మోముల సుభాన్‌రెడ్డినీ పార్టీ నుండి సస్పెండ్ చేయుటకు నిర్ణయించి వీరు ఇరువురిని ఇకనుంచి పార్టీతో ఎటువంటి సంబంధాలు లేవని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 15, ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించా లని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి అన్నారు. 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో 9 మండలాలకు సం బంధించి ఆర్డీఓ, ఎంపిడిఓ, ఎంపీఓ, తహసీల్దార్లు ఇతర అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.హైమావతి సమావేశం నిర్వహించారు. జిల్లాలో మూడవ విడతలో అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట్ట, కొండపాక, కుకునూరు పల్లి మండలాలలో 163 గ్రామాలతో పాటు 1432 వార్డులకు సంబంధించి ప్రిసైం డింగ్ అధికారులు 1718 మందితో పాటు అదనపు ప్రిసైండింగ్ అధికారులు 2123 మొత్తం 3841 అధికారులకు 1432 పోలింగ్‌స్టేషన్‌లో ఎన్నికల ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మూడవ విడతలో నిర్వహిం చనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయి లో శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వ హించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయా లన్నారు. అనంతరం పిఓ, ఓపిఓలకు కేటాయింపులు తుది జాబితాల రూపంలో సంబంధిత శాఖలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అధికారులకు పోలింగ్ ప్రక్రియపై ఇప్పటికే శిక్షణ ఇవ్వ డం జరిగిందన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసె ప్షన్ సెంటర్‌లో అన్ని సదుపాయాలు కల్పించాలని సిబ్బంది స్టేజీ 2 ఆర్వోలు, వారి పిఓ, ఓపిఓలకు టేబుల్స్, కుర్చీలు, మైక్ సిస్టమ్ పోలింగ్ మెటీరియల్ ప్రతిదీ బెటర్

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి

అరేంజంట్‌లు చెయ్యాలని ఆర్ఓ, పిఓ, ఓపిఓ, పోలీస్, పంచాయతీ, రెవెన్యూ ఇతర సిబ్బందికి ఒక ప్రణాళిక ప్రకారం బ్రేక్‌ఫాస్ట్, లంచ్, తాగునీరు అందివ్వడంలో ఎలాంటి కొరత లేకుండా చూసు కోవాలని లంచ్ అరేంజ్‌మెంట్ సిబ్బంది అందరికీ సరిపోయే విధంగా కౌంటర్‌ల ఏర్పాటు చేసుకుని ఏ ఒక్కరికి అసౌకర్యం కలిగించకుండా చూసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

చేర్యాల, డిసెంబరు 15, ప్రభాతవార్త :

మండలంలోని గుర్జకుంట, వేచరేణి, కడవేర్గు, నాగపురి, ముస్త్యాల, ఆకునూరులోని పలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్‌స్టేషన్‌లలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్, ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటి వసతులు పోలింగ్ కేంద్రాలలో ఉండా లన్నారు.క్రిటికల్ పోలింగ్‌స్టేషన్‌లలో వెబ్ కాస్టింగ్‌కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని, లైవ్ వెబ్‌కాస్టింగ్ కు నెట్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలలోని కౌంటింగ్ సెంటర్ సౌకర్యంగా ఉండేలా పెద్ద గదిని ఎంచుకోవాలని ఆయా ఏంపిడిఓలకు సూచించారు.పోలింగ్ అధికారులకు నేడు డిన్నర్, పోలింగ్ రోజు బ్రేక్ ఫాస్ట్,లంచ్,టీ ఇతరత్ర సదుపాయాలు అందించాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు.ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం చెయ్యాలని బిఎల్ఓలను ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు ఎవ్వరికి కూడా ఫోన్ అనుమతి లేదని చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు.కలెక్టర్ వెంట ఎంపీడీవో,ఎంపీఓ,ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

163 బిఎన్ఎస్ఎస్(144 సెక్షన్) అమలు

సిద్దిపేట జిల్లా సిపి విజయ్‌కుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోని మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అక్కన్నపేట, చేర్యాల, దూళ్‌మిట్ట, హుస్నాబాద్, కోహెడ, కొమురవెల్లి, కొండపాక, కుకునూర్‌పల్లి, మద్దూరు మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఈనెల 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికలు శాంతియుతంగా, నిస్పక్షపాతంగా నిర్వ హించడానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచా యతీ మూడో విడత ఎన్నికల నేపథ్యంలో 163 బిఎన్ఎస్ఎస్(144 సెక్షన్) అమల్లో ఉన్నందున ఐదుగురు అంతకన్నా ఎక్కువగా వ్యక్తులు గుంపులు గా గుమికూడరాదన్నారు. పోలింగ్ 44 గంటల ముందు నుంచి ఈనెల 15 సాయంత్రం పోలింగ్ పూర్తియ్యేవరకు సైలెంట్ పిరియడ్ అమల్లో ఉంటుం దన్నారు. ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు పూర్తి నిషేధించడం జరిగిందన్నారు. బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకం గా తెలియజేయాలన్నారు.

బూత్‌లో ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండొద్దని తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలని చెప్పారు. పోలింగ్ స్టేషన్‌లో లేదా 100 మీటర్ల పరిధిలోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్రానిక్ పరికరాలను ఉపయోగించడం, ఉంచు కోవడానికి అనుమతి లేదని తెలిపారు. ఎన్నికల భద్రత దృష్ట్యా మద్యం దుకాణాలు ఈనెల 18 ఉదయం 10 గంటల వరకు పూర్తిగా మూసి వేయాలన్నారు.

ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా నిల్వ చేసినా లేదా ఉంచుకున్నా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చ రించారు. పోలింగ్ కేంద్రాలలో సిరా(ఇంక్) వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమా నించే ఇతర ఎలాంటి వస్తువులను వెంట తీసుకెళ్లా డానికి అనుమతి లేదన్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా నిర్వ హించడా నికి ప్రజలుపోలీసులకు సహకరించాలన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి
మంత్రి దామోదర్ రాజనర్సింహా

పుల్‌కల్, డిసెంబరు 15, ప్రభాతవార్త: కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికైన వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవచేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయా లని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సర్పంచ్‌లకు సూచిం చారు. ఉమ్మడిపుల్‌కల్ మండలంలోని పుల్‌కల్, చౌటకూరు మండలాల్లో ఆయా గ్రామాలకు సర్పంచ్‌లుగా ఎన్నికైనవారు సోమవారం సంగారెడ్డిలోని మంత్రి దామోదర్ రాజనర్సింహాను నివాసంలో కలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు గ్రామ పంచాయితీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తాయన్నారు. మంజూరైన నిధులతో ప్రణాళిక బద్ధంగా ప్రజల సూచనల మేరకు అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసుకోవాలన్నారు. సర్పంచ్‌లుగా ఎన్నికైన వారిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. చౌటకూరులో 815 ఓట్ల మెజార్టీలో విజ యం సాధించిన పార్కల రాంరెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

సర్పంచ్‌లుగా ఎన్నికైన వారు మంత్రి దామోదర్‌ను కలిసిన దృశ్యం

చౌటకూరు మండలంలో 15 పంచాయతీలకు ఎన్నికల జరుగగా 13 పంచా యతీలను, పుల్‌కల్ మండలంలో 19 పంచాయతీలలో 12 పంచాయతీలను కాంగ్రెస్ కైవశం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మాజీ అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి, పల్నాటి మల్లికార్జున్‌గౌడ్, కొల్కూరరి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట పంచాయతీ ఎన్నికల్లో గందరగోళం..

-గెలుపోటములను శాసిస్తున్న వలస ఓటర్లు
-అభివృద్ధిపై అవగాహన లేని 130మంది చేతుల్లో గ్రామ పంచాయతీ భవిత!
-రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపణలు
-పట్టించుకోని అధికారులు..?

కల్వకుంట గ్రామంలో ఉన్న పంచాయతీ భవనం

రామాయంపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త: నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో ఇటీ వల జరిగిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఒక పెద్ద వివాదానికి, తీవ్ర ఆందోళనకు దారితీసింది. గ్రామం లోని అభివృద్ధి, సమస్యల పట్ల కనీస అవగాహన లేని సుమారు 130మంది వలస ఓటర్లు, కేవలం ఎన్నికల సమయంలోనే డబ్బులు మాట్లాడుకుని వచ్చి ఓటువేసి, గ్రామ భవితవ్యాన్ని శాసిస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

గెలుపోటములను నిర్ణయించే కీలక శక్తిగా వలస ఓటర్లు

ప్రతిసారి కల్వకుంట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒకే వర్గానికి చెందిన వలస ఓటర్లు, గెలుపోటము లను నిర్ణయించే కీలకశక్తిగా మారారు. వలస ఓటర్ల వ్యవహారంపై స్థానిక ప్రజల మనోభావాలు దెబ్బతిం టున్నాయి. వీరిచర్యలు గ్రామస్థులలో తీవ్ర అసం తృప్తి,అన్యాయం జరిగిందనే భావన కలిగిస్తున్నాయి.

అభివృద్ధిపై అవగాహన శూన్యం.. డబ్బుతో బేర సారాలు?

కల్వకుంటకు చెందిన ఓ సామాజిక వర్గానికి చెం దిన కొందరు ఉపాధి నిమిత్తం హైదరాబాద్ ప్రాం తాలకు వలసవెళ్లి స్థిరపడ్డారు. ఎన్నికల సమయం లో వీరు నేరుగా సర్పంచ్ అభ్యర్థులతో బేరసారాలు చేసుకొని, డబ్బులు తీసుకున్న తర్వాతే గ్రామానికి వచ్చి ఓటువేస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఐదేళ్లుగా ప్రజలు అనుభవించిన సమ స్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వీరికి ఏమాత్రం అవగాహన లేదు. కేవలం తమ ఓటును అమ్ముకుని, చేతులు దులుపుకుని తిరిగి వెళ్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిహెచ్ఎంసి,కల్వకుంట రెండుచోట్ల ఓటుహక్కు...

వలస ఓటర్లలో చాలామంది హైదరాబాద్‌లోని జిహెచ్ఎంసి పరిధిలో, కల్వకుంట గ్రామంలోనూ ఓటుహక్కు కలిగి ఉన్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. దీనిపై ఎన్నికల అధికారులు దృష్టి సారిం చాలని డిమాండ్ చేస్తున్నారు. ఐదు సంవత్సరాలు గా గ్రామంలో ఉంటూ, పన్నులుకట్టి, ప్రతి సమ స్యను ఎదుర్కొంటున్న స్థానిక ఓటర్ల కంటే, ఒక్క రోజు వచ్చి ఓటువేసే వలస ఓటర్ల నిర్ణయాలే ఇక్కడ కీలకంగా మారుతున్నాయి. ఈధోరణి వలన కేవలం డబ్బులిచ్చి ఓట్లు కొనుక్కునే అభ్యర్థులు గెలిచే అవకా శం ఉంది. తద్వారా గ్రామానికి నిజంగా సేవచేయా లనుకునే, అభివృద్ధిపై దృష్టిసారించే అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తోంది. ఇది దీర్ఘకాలంలో కల్వకుంట గ్రామ పంచాయతీ అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

వలస ఓటర్ల ఓట్లు తొలగించాలి

స్థానికుల డిమాండ్...

రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న వలస ఓటర్ల వివరాలను తక్షణమే పరిశీలించి, వారి ఓటు హక్కు ను రద్దుచేయాలని కల్వకుంట గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కేవలం డబ్బు కోసమే వచ్చి ఓటువేసే వారిపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించి, ఓటు హక్కు దుర్వినియోగాన్ని అరికట్టాలంటు న్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేసే నాయకుడిని ఎన్నుకునేలా స్థానిక ఓటర్లకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

కోహీర్ మండలంలో కాంగ్రెస్‌దే ఆధిక్యం

జహీరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త: జహీరాబాద్ నియోజక వర్గంలోని కోహీర్ మండలంలో ఈ నెల 14న జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే ఆధిక్యం కొనసాగింది. మండలం లో 23 గ్రామ పంచాయితీలు ఉండగా 14 స్థానాల్లో కాంగ్రెస్, 4 స్థానాల్లో బిఆర్ఎస్, పగిడిగుమ్మల్ పంచాయితీలో భారతీయ జనతా పార్టీ మద్దతు దారు సర్పంచ్‌లుగా విజయం సాధించారు. బడంపేటలో పట్లోళ్ల దయానంద్‌పాటిల్(కాంగ్రెస్), బిలాల్‌పూర్‌లో స్వర్ణకళ(కాంగ్రెస్), చింతల్‌ఘట్‌లో బంటు విద్యాసాగర్(కాంగ్రెస్), దిగ్వాల్‌లో హైమద్ అలీ (కాంగ్రెస్), కవేలిలో సయ్యద్‌నాజియా(కాంగ్రెస్), ఖానాపూర్‌లో బూర్గా ఆనందం(కాంగ్రెస్), కొత్తూర్(కె)లో పిల్లి స్వరూప(కాంగ్రెస్), మద్రిలో నడిమిదొడ్డి వసంత(కాంగ్రెస్), మనియార్‌పల్లిలో బేగరి రాజు(కాంగ్రెస్), నాగిరెడ్డిపల్లిలో ఎన్.నాగేశ్వరి(కాంగ్రెస్), పర్శపల్లిలో గడీల బిచ్చయ్య (కాంగ్రెస్), పీచేర్యాగడిలో గంగన్నగారి అమృతమ్మ(కాంగ్రెస్), పిచేర్యా గడి తండాలో రామావత్ భీమిభాయి(కాంగ్రెస్), పోతిరెడ్డిపల్లిలో బ్యాగరి నర్సమ్మ(కాంగ్రెస్), రాజనెల్లిలో అమృతప్ప(కాంగ్రెస్), సజ్జాపూర్‌లో పద్మావతి కుడిముస్కుల(కాంగ్రెస్), సిద్దాపూర్‌తండాలో చౌహాన్ రమేష్, వెంకటాపూర్‌లో అశోక్ (కాంగ్రెస్), గొటిగార్‌పల్లిలో విశ్వనాథం (బిఆర్ఎస్),గురుజువాడలో మ్యాతరి ప్రియాంక (బిఆర్ఎస్), కొత్తూర్(డి) లో పట్లోళ్ల మాణిక్‌ప్రభు (బిఆర్ఎస్), మాచిరెడ్డిపల్లిలో సతీష్‌రెడ్డి (బిఆర్ఎస్), పైడిగుమ్మల్‌లో కొత్తూర్ శ్రీకాంత్ (బిజెపి)లు సర్పంచ్‌లుగా విజయం సాధించారు.

చక్రియాల్ ఉప సర్పంచ్‌గా మొగులయ్య

చౌటకూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని చక్రియల పంచాయతీ ఉపసర్పంచ్‌గా నార్సింగ్ మొగులయ్యముది రాజ్‌ను వార్డు సభ్యులు ఎన్నుకున్నారు. పంచాయతీలో 10 వార్డులు ఉండగా సర్పంచ్‌తోపాటు 3 వార్డులను కాంగ్రెస్ మద్దతుదారులు, 6 వార్డులను బిఆర్ఎస్ మద్దతుదారులు, ఒక వార్డులో స్వతంత్ర్య అభ్యర్థి విజయం సాధించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిఆర్ఎస్ అభ్యర్థులు ఆరుగురు హాజరై ప్రిసైడింగ్ అధికారి సుదర్శన్ సమక్షంలో ఉపసర్పంచ్‌గా మొగులయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, మాజీ సర్పంచ్ బక్కారెడ్డి కిష్టారెడ్డి, బిఆర్ఎస్‌నాయకులు తుంగి అనంతయ్య, రాజమల్లేశం, మహిపాల్‌రెడ్డి, నాగరాజు,బాలు, శ్రీశైలం, రవి పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
నర్సాపూర్ ఎక్సైజ్ సిఐ గులాం ముస్తఫా

నర్సాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణదారులు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎక్సైజ్ సిఐ గులాం ముస్

అక్రమ పార్కింగ్....అవస్థలు పడుతున్న విద్యార్థులు

-పార్కింగ్ తొలగించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి

,శ్యాంలాల్ బిల్డింగ్స్ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ముందు పార్కింగ్ చేసిన బైకులు,ఆటోలు.

బేగంపేట డిశంబరు 15,ప్రభాతవార్త

బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (జీరా) ముందు స్థానికంగా ఉండే వారు కొందరు తమ ద్విచక్రవాహనాలను,ఆటోలను పాఠశాల ముందు పార్కింగ్ చేస్తుండటంతో విధ్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి రోజు ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన విధ్యార్థులు పాఠశాల గేటుకు అడ్డంగా ఉంటున్న వాహనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాల ముందు గల్లీలో నివాసం ఉండే కొందరు తమ వాహనాలను పాఠశాల ముందు పార్కింగ్ చేసి వెళుతుండటంతో పాఠశాలకు విధ్యార్థులను తీసుకు వచ్చే తల్లి దండ్రులు,ఆ మార్గం లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గల్లీ చిన్నగా ఉండటం,పాఠశాల ముందు రోడ్డు ఆక్రమించి వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ఈ సమస్య తలెత్తుతుందని,స్థానికంగా ఉండే వారు ఈ ప్రాంతంలో అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం,వాటిని కిరాయిలకు ఇస్తుండటంతో వారికి పార్కింగ్ లేకుండా పోతుండటంతో అక్కడ నివసించే వారంతా తమ వాహనాలను పాఠశాల ముందు రోడ్డుపైన నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసి వెళుతున్నారని,దీంతో ఈ గల్లీలో ప్రయాణం సాగించాలంటే నరక ప్రాయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని శ్యాంలాల్ బిల్డింగ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ముందు ఉన్న అక్రమ పార్కింగ్‌ను నివారించాలని స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మానవీయ గురుశిష్యబంధ ప్రతిరూపం ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథం : కె.వి.రమణాచారి

గ్రంథావిష్కరణ కావిస్తున్న రమణాచారి, వెంకటరెడ్డి, నరసింహాచార్య రామాచార్యులు తదితర అతిథులు

రవీంద్రభారతి, డిసెంబరు 15 ప్రభాతవార్త :

మానవీయ విలువలు, గురుశిష్య బంధాలకు ప్రతిరూపం ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా. బి.రామాచార్యులు ఆత్మానుదర్శనం వ్యాఖ్యానంతో రచించిన ఆదిశంకరాచార్య ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన రమణాచారి విశిష్ట అతిథులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. వెనిగళ్ళ రాంబాబు, సంస్థ అధ్యక్షుడు సాధన నరసింహాచార్య, కార్యదర్శి శంభునికుమార్, సంయోజకుడు నరేంద్రకృష్ణ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. సాధన సాహితీ స్రవంతి, హైదరాబాద్ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమణాచారి మాట్లాడుతూ ఆదిశంకరుల జీవితం ప్రతీఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ గ్రంథం యువతకు దిక్సూచిగా నిలుస్తుందని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానాన్ని అందించడం జరుగుతుందని, దానికి తగ్గ సమాధానం కూడా శంకరాచార్యులవారు ఇచ్చారని, ఆ సంస్కృత శ్లోకాలను రామాచార్యులు తెలుగులోకి అనువదించారని ప్రశంసించారు. కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షోపన్యాసంలో ఉత్తమ గురువు, ఉన్నత శిష్యుల అనుబంధం, జ్ఞాన తృష్ణ తెలుసుకోవడానికి ఈ గ్రంథం తోడ్పడుతుందని స్పష్టం చేశారు. చివరిగా డా. వెనిగళ్ళ రాంబాబు గ్రంథ పరిచయం కావించారు.

వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు ఏర్పాట్లు : చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త :

చౌక్ మైదాన్ చార్మినార్ శ్రీ బాలాజి మందిరంలో 30వ తేదీన అత్యంత వైభవంగా శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు జరగనున్నాయని,వేలాది మంది భక్తులు వైకుంఠ మహోత్సవాలలో పాల్గొంటున్నారని,అన్ని వసతులు కల్పించాలని కోరుతూ బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు శృంగారంరమణాచార్యులు చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.డిసెంబరు నెల 30వ తేదీన జరగన్ను శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు జిహెచ్ఎంసి తరుపున ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యారసాని వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ధనుర్మాస మహోత్సవాలకు ముస్తాబైన సంగమేశ్వర వేంకటేశ్వర స్వామివార్ల దేవాలయం

నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణలో గాంధీ నగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన మహాన్మిత శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయం నేడు 16మంగళవారం నుండి 2026 జనవరి 15 వరకు నెలరోజులపాటు జరిగే ధనుర్మాస మహోత్సవాలను ముస్తాబైంది. శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత వైభవంగా శ్రీ పాంచరాత్రాగమానుసారంగా వైష్ణవ సంప్రదాయం ప్రకారం ధనుర్మాస (తిరుప్పావై) మహోత్సవాలు కన్నుల పండువగా జరగనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లక్ష్మారెడ్డి, ఛైర్మన్ బి.సి.వెంకటేశ్వరరావు, ప్రధానార్చకుడు ఎం.చంద్రశేఖర్‌శర్మలు తెలిపారు. ఈ సందర్భంగా ధనుర్మాస విశేష కైంకర్యాల(పూజలు) వివరాలు వారు వెల్లడించారు. డిసెంబరు 16 మంగళవారం సాయంత్రం 5గంటలకు తిరుప్పావై ప్రబంధ సేవాకాలం ప్రారంభం, ప్రథమ పాశురం ప్రారంభం; 23 మంగళవారం ఉదయం 9.30లకు శ్రవణా నక్షత్రం శ్రీవారి కళ్యాణం; 26 శుక్రవారం ఉదయం 9లకు లక్ష తులసీ అర్చన; 30 మంగళవారం ఉదయం 3లకు వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) ఉదయం 3గంటల నుండి శ్రీవారి అభిషేకం, తదుపరి అలంకారం, విశేష పుష్పాలంకరణ, వైకుంఠ రంగనాథుడి అలంకారం, ఉత్తరద్వార దర్శనం, వెండి పుష్పార్చన; 2026 జనవరి 8 గురువారం రాత్రి 7లకు దీపోత్సవం; 11 ఆదివారం ఉదయం 7లకు కూడారై ఉత్సవం; 14 బుధవారం ఉదయం 10లకు గోదాకళ్యాణ మహోత్సవంలతోపాటు ప్రతీరోజూ సాయంత్రం 5గంటల నుండి విష్ణు సహస్రనామ పారాయణం తదితర పూజాది కార్యక్రమాలుంటాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రులు కావాలని,ధనుర్మాస మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులతో మాదాపూర్ డిసిపి సమావేశం

-నూతన సంవత్సర వేడుకలపై సూచనలు

గచ్చిబౌలి, డిసెంబరు 15 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మాదాపూర్ డిసిపి రితిరాజ్ తదితరులు

నూతన సంవత్సవ వేడుకలు సమీపిస్తున్న తరుణంలో సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ జోన్‌లో వేడుకల నిర్వహణపై మాదాపూర్ డిసిపి రితిరాజ్ పలు సూచనలు చేశారు. ఈ మేరకు మాదాపూర్ జోన్ పరిధిలోని పోలీసు అధికారులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులతో సోమవారం గచ్చిబౌలిలోని డిసిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. వేడుకలు నిర్వహించే నిర్వాహకులు ఈనెల 21వ తేదీలోపు సిపిపిఎంఎస్ పోర్టల్‌లో పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు వేడుకల్లో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సైబరాబాద్ పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని హెచ్చరించారు. వేడుకలు నిర్వహించే ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనుమతి మేరకే సౌండ్ సిస్టం వాడాలని, సౌండ్ పొల్యూషన్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. దీంతో పాటు కేపాసిటీకి మించి పాసులు జారీ చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకలు నిర్వహించే ప్రాంతంలో సరైన పార్కింగ్ వసతి ఉండే విధంగా చూసుకోవాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల ఏసిపిలు, వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్‌పెక్టర్లు, అధికారులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులు పాల్గొన్నారు.

గోపన్‌పల్లి రంగనాథుడి మాన్యం భూమిలో రహదారి బంద్

రోడ్డును ధ్వంసం చేసి బోర్డులు ఏర్పాటు

గచ్చిబౌలి, డిసెంబరు 15 ప్రభాతవార్త

దేవుడి మాన్యం భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేస్తున్న అధికారులు

గోపన్‌పల్లిలోని పురాతన రంగనాథస్వామి దేవాలయం మాన్యం భూములను ఆక్రమించి అక్రమంగా ఏర్పాటు చేసిన రహదారిని దేవాదాయ శాఖ అధికారులు సోమవారం బందు చేశారు. ఈమేరకు ప్రైవేటు నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిన రహదారిని ధ్వంసం చేసి సదరు భూమి రంగనాథస్వామి దేవాలయ భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. జెసిబిలతో రహదారిని ధ్వంసం చేయడంతో పాటు రాకపోకలు సాగకుండా కందకాలు తవ్వారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో దాదాపు 500 సంవత్సరాల పురాతన రంగనాథ స్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయం మాన్యం కింద గోపన్‌పల్లి వ్యాప్తంగా ఎకరాల కొద్దీ భూములు ఉండగా, గోపన్‌పల్లి సర్వే నెంబరు 268లో సైతం 13.18 ఎకరాల దేవుని మాన్యం భూమి ఉంది. కాగా ఈ భూమికి ఆనుకొని ఉస్మాన్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో వెలుస్తున్న భారీ బహుళ అంతస్థుల నిర్మాణాల చూపు పడింది. తమ నిర్మాణాలకు దగ్గరి దారి కోసం దేవుని మాన్యం భూములను ఆక్రమించి రహదారి నిర్మాణం చేపడుతున్నారు. గతంలో సిసి రోడ్డు వేయగా, దేవాదాయ శాఖ అధికారులు తొలగించారు. తాజాగా మరోసారి మట్టి దారిని ఏర్పాటు చేసి రాకపోకలు చేపట్టారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువస్తూ ప్రభాతవార్త డిసెంబరు 8వ తేదీన రంగనాథ దేవుని మాన్యం భూములు అన్యాక్రాంతం పేరుతో కథనం ప్రచురించింది. దీనిపై దేవాదాయ శాఖ అధికారులు స్పందించి రహదారిని గతంలోనే పరిశీలించారు. నిర్మాణ సంస్థలకు కొంత సమయం ఇచ్చి ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తేల్చిచెప్పారు. ఇందులో భాగంగా సోమవారం దేవాదాయ శాఖ ఈఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు జెసిబిలతో అక్రమ రహదారిని ధ్వంసం చేశారు. సదురు దారిలో రాకపోకలు సాగకుండా కందకాలు తవ్వడంతో పాటు సదరు భూమి రంగనాథ స్వామి దేవుని మాన్యం అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ రంగనాథస్వామి దేవుని మాన్యం భూముల ఆక్రమణకు పాల్పడితే చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి ఉద్యమించిన మాడపాటి హనుమంతరావు

ప్రసంగిస్తున్న కొల్లేటి దామోదర్ గుప్తా, చిత్రంలో గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి తదితరులున్నారు

చిక్కడపల్లి డిసెంబర్ 15,ప్రభాతవార్త : నిజాం పాలనలో తెలుగు భాషా భివృద్ధికి ఉద్యమించిన ప్రముఖులలో మాడపాటి హనుమంతరావు ముఖ్యుడు అని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. ఆంధ్ర మహా సభ ఏర్పాటు కు కృషి చేసి జాతీయ ఉద్యమం లో పాల్గొని తదుపరి హైదరాబాద్ కార్పొరేషన్ తొలి మేయర్ గా రాష్ట్ర శాసన మండలి తొలి చైర్మన్ గా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించిన మహా నాయకులు మాడపాటి హనుమంతరావు అని చెప్పారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా మాడపాటి హనుమంత రావు యాది లో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్ మాట్లాడుతూ మాడపాటి సామాజిక కృషికి గుర్తింపు గా కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మ భూషణ్ పురస్కారం తో గౌరవించింది అని గుర్తు చేశారు బాలికల విద్య ను ప్రోత్సహించే నిమిత్తం విద్యా సంస్థ ఏర్పాటు చేశారు అని అదే నారాయణ గూడ లోని మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల అని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై సెన్సార్ బోర్డు సభ్యుడు ఎస్ బి రామ్, గాన సభ సభ్యులు భమిడిపాటి ఉష శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి నారాయణ రావు

చిక్కడపల్లి డిసెంబర్ 15 (ప్రభాతవార్త :

గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి నారాయణ రావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు గ్రంథాలయాల పురోభివృద్ధికి కృషి చేయాలని నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరి పద్మజ, కోదాటి నారాయణ రావు కుమారుడు కోదాటి యుగంధర్ అన్నారు. సోమవారం అశోక్ నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆవరణంలో గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి నారాయణ రావు 112వ జయంతి సభ కామన్ డయాస్ సంస్థ అధ్యక్షులు తంగెళ్లపల్లి కనకా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోదాటి నారాయణ కుమారుడు కోదాటి యుగంధర్, గ్రంథాలయ రిటైర్డ్ ఉద్యోగి వై.విజయలక్ష్మి(కోదాటి కోడలు)లను ఘనంగా సత్కరించారు. బీ ఆర్ ఎస్ యువనేత ముఠా జయసింహా , సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, , గ్రంథాలయ రిటైర్డ్ ఉద్యోగి బుచ్చయ్య శేఖర్ గుప్త, గ్రంథాలయ ఉద్యోగులు ఎం. సుబ్బ లక్ష్మి సీతామహాలక్ష్మి అవినాష్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు. కోదాటి యుగంధర్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమం లోనూ గ్రంథాలయ ఉద్యమం లోనూ కోదాటి నారాయణ రావు చేసిన సేవలు చిరస్మరనీయమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ ఉద్యోగులను, జర్నలిస్టు లను, గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవి సమ్మెళ్ళనం నిర్వహించారు. పది మంది కవులు కవితా గానం చేశారు. ప్రశాంతి, ప్రవల్లిక, రేణుక, రాజేష్ ఉద్యోగు లను, పాత్రికేయులు చిలుకూరి అఖిలేష్, గుడి గణేష్, జయ సూర్య లను సత్కరించారు.ఈటల సమ్మన్న, వలభోజు బోనాల ప్రకాష్ బసవోజు బొలిముంత వెంకట రమణ విజయ భారతి ,సురేష్, ఆంజనేయులు కవులను సత్కరించారు.

వల్లభాయ్ పటేల్‌కు ఘననివాళి

అత్తాపూర్ డిసెంబర్ 15,ప్రభాతవార్త :

సర్దార్ వల్లభాయ్ పటేల్ 75 వ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్‌లో హైదర్ గూడా సర్దార్ పటేల్ చౌరస్తాలో పటేల్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షులు సులిగె వెంకటేష్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు బిజెపి కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ,బిజెపి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నిరం కుశ నిజాం మెడలు వంచి ఆనాటి భారతదేశ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ రజాకార్ల పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోండ్ర కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్, కాడెం సుధాకర్, సత్యనారాయణ ముదిరాజ్, సాబాద విజయ్ కుమార్ , ఎస్. జ యానంద్ రెడ్డి, ఆర్. రాజశేఖర్, కే. కిరణ్ చారి, గొరిగి రాజు రావుల జగ న్, పి. వెంకట్ రెడ్డి, కొంగళ్ల బుచ్చయ్య, కాకులారం కృష్ణ, బీట్కూరి సతీష్, లఖన్, శివరాజ్, పొట్ట అనిల్, శ్రీకాంత్ చారి బీస భరత్ లక్ష్మీకాంత్ రెడ్డి మరియు కార్యకర్తలు నాయకులు యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వివేక్ నగర్ బస్తీ అధ్యక్షుడి మృతి

చిక్కడపల్లి డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి లోని వివేక్ నగర్ బస్తీ వాస్తవ్యుడు,బస్తీ కమిటీ అధ్యక్షుడు జి.చెన్నయ్య సోమవారం ఆకస్మిక మృతి చెందారు. సమాచారం అందుకున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ లు చెన్నయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వివేక్ నగర్ బస్తీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి,అందరితో కలిసి వుండే స్వభావాన్ని గుర్తు చేశారు. చెన్నయ్య అకాల మరణం తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

చిక్కడపల్లి డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :

బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. స్థానిక కళాశాల ప్రాంగణంలో ఎంబిఏ జూనియర్ల కోసం సీనియర్ ఎంబిఏ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ , స్టూడెంట్ కౌన్సెలర్ మిటికా క్రమశిక్షణపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. ఈ వేడుక పాటలు, నృత్యం , బీట్‌బాక్సింగ్ వంటి ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలతో నిండిపోయింది. మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్ పెర్ఫార్మర్ ఆఫ్ ది డే వంటి శీర్షికలను ప్రకటించగా పాల్గొనేవారు అధ్యాపక సభ్యులను కూడా సత్కరించారు.

ప్రజలు యేసు క్రీస్తు మార్గంలో నడవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:

లోక రక్షకుడు యేసుక్రీస్తూ మార్గాన్ని అనుసరించి ఆయన మార్గంలో నడవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు. మినీ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 2వ వార్డు రసూల్‌పుర,6వ వార్డు కంట బస్తీలో నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. త్యాగం, శ్రమ, ప్రేమ గుణాలను కలిగి శాంతి సౌభ్రాతృత్వంతో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు సీనియర్ కాంగ్రెస్ నేత స్యామ్ సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ప్రయోజనకరం : విశాల్‌కుమార్

హైదరాబాద్ డిసెంబరు 15 ప్రభాతవార్త ;

డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షిక క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జాతీయ మాజీ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు కె.విశాల్‌కుమార్

విద్యతోపాటు విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం చాలా ప్రయోజనకరం అని, ఇది నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం మరియు పట్టుదల స్ఫూర్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని జాతీయ మాజీ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు, జాతీయ కోచ్ కె.విశాల్‌కుమార్ తెలిపారు,గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ఐఎస్ క్యాంపస్‌లో మూడు రోజులపాటు జరిగే డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 23వ వార్షిక క్రీడా పోటీలను సోమవారం విశాల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మార్చ్ పాస్ట్ విద్యార్థుల నుండి అయన గౌరవ వందనం స్వీకరించి, క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ప్రసంగిస్తూ క్రీడలు పిల్లలను తెలివిగా చేస్తాయని. వారి మెదడు శాస్త్రీయంగా బాగా పనిచేస్తుందని, వారు విద్యాపరంగా మెరుగ్గా రాణించడానికి సహాయపడుతుందని. కాబట్టి పిల్లలు క్రీడలు ఆడటానికి అనుమతించడంలో రాజీ పడొద్దని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉంటారని, మంచి సమన్వయాన్ని అందించి, సృజనాత్మకంగా ఉండటం నేర్చుకుంటారని చెప్పారు. డిఆర్ఎస్ఐఎస్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితాల్లో బహుముఖ,సమగ్ర పాత్ర పోషిస్తాయని,క్రీడా స్ఫూర్తి వంటి విలువలను కూడా పెంపొందిస్తుందని గుర్తించి డిఆర్ఎస్ వంటి ఉత్తమ అంతర్జాతీయ పాఠశాలలు అత్యాధునిక క్రీడా సామాగ్రి, సదుపాయాలను కల్పించి విద్యార్థులను క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. డిఆర్ఎస్ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ.వేణుగోపాల్ మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ, సమయ నిర్వహణ మరియు అభిజ్ఞా నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా విద్యా పనితీరును మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ హెడ్ డా.మురమళ్ళ భరత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, హాస్టల్ హెడ్ రాజేంద్రప్రసాద్, అడ్మిన్ హెడ్ వినోద రంజన్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు రోజులు.. 200ల నిఘా నేత్రాలు.. చివరికి చిక్కిన అగంతకులు

- వజ్రాభరణాలతో కూడిన బ్యాగు స్వాధీనం

- వాహనం, ఇద్దరు నిందితుల అరెస్ట్

బంజారాహిల్స్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

ఆరు రోజులపాటు దాదాపు 200ల మేర నిఘా నేత్రాలు జల్లడపట్టి ఒక బాధితురాలు పోగోట్టుకున్న ఖరీదైన వజ్రాభరణాలతో కూడిన బ్యాగును తిరిగి అప్పగించిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 11లో నివసించే స్వాతి అగర్వాల్ (41) ఈ కామర్స్లో వస్త్ర వ్యాపారం చేస్తుంటుంది. ఈ నెల 13న బ్యాంకులో డబ్బులు జమ చేయడానికి తన వాహనంపై వెళ్తుంది. డబ్బులు, వజ్రాభరణాలతో కూడిన తన బ్యాగును కాళ్ల వద్ద పెట్టుకొని వెళ్తుండగా మినిస్టర్ క్వార్టర్స్ వద్ద రోడ్డు ఎత్తుగా ఉండడంతో ఆమె కాళ్ల దగ్గర భద్రపరిచిన హ్యాండ్బ్యాగ్ పడిపోయింది. ఈ విషయాన్ని ఆమె గమనించకుండా బ్యాంక్‌కు వెళ్లి చూసుకోగా కనిపించలేదు. అదే సమయంలో ఓ ఆస్పత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్న మహిళ తన బిఎండబ్ల్యూ కారులో వెళ్తుండగా ఈ బ్యాగు కిందపడటాన్ని గుర్తించింది. డ్రైవర్ కారు ఆపి ఆ బ్యాగ్‌ను వైద్యురాలికి అందించాడు. అదే సమయంలో వెనుక వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు ఈ విషయాన్ని గమనించారు. నేరుగా ఆ వైద్యురాలి వద్దకు వెళ్లి ఈ బ్యాగ్ మీదేనా? అంటూ ప్రశ్నించారు. తనది కాదని, పోలీసులకు అప్పగిస్తానని ఆమె చెప్పి కారులో ముందుకు వెళ్లింది. ఈ ఇద్దరు యువకులు అప్రమత్తమై కొద్దిదూరం ఆమెను అనుసరించి రోడ్డు నంబర్12లో ఆమె కారుకు అడ్డుగా బైక్‌ను నిలిపి బ్యాగ్ పోగొట్టుకున్న మహిళ మినిస్టర్ క్వార్టర్స్ సమీపంలో ఏడుస్తూ కూర్చుందని, తాము అప్పగిస్తామని నమ్మించి బ్యాగుతో అక్కడి నుంచి ఉడాయించారు. బాధితురాలు స్వాతి అగర్వాల్ బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించి డైమండ్ పెండెంట్, బంగారు గాజులు, చెవి రింగులు, మూడు సెల్ఫోన్లు, 15 ఏటీఎం కార్డులు, ఇతర ధృవపత్రాలు ఉన్న తన బ్యాగు పోయిందంటూ ఫిర్యాదు చేసింది. దీంతో బంజారాహిల

పాఠశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కె.హైమావతి

ప్రభుత్వ పాఠశాలలో సామాగ్రి ధ్వంసం

పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

కొమురవెల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని గురువన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి ఆకతాయిలు ప్రవేశించి మరుగుదొడ్ల డోర్లు, ఎలక్ట్రిసిటీ మీటర్, వైర్, తాగునీటి టాప్‌లు ధ్వంసం చేయడంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సోమవారం పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాల సామాగ్రిని ఎవరూ ధ్వంసం చేసి ఉంటారని హెచ్ఎం, ఉపాధ్యాయులతో కలిసి ఆరా తీశారు. తక్షణమే ధ్వంసమైనవాటికి మరమ్మతులు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. ధ్వంసంచేసినవారిపై పోలీసు కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఎలాంటి ఆధారాలు తెలిసినా పోలీసు అధికారులకు తెలపాలని సూచించారు. పాఠశాల చుట్టూ సిసి కెమెరాలు పెట్టించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసులతో శిక్షిస్తానని హెచ్చరించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలి

-మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు



అహ్మదీపూర్ సర్పంచ్ ప్రభాకర్‌ను సన్మానిస్తున్న హరీష్‌రావు

గజ్వేల్, డిసెంబరు 15 (ప్రభాతవార్త): పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన బ్యాగరి ప్రభాకర్, ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డిలు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహ్మదీపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీపడిన ప్రభాకర్ సమీప ప్రత్యర్థిపై 352 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్ది రాజిరెడ్డి, పాల రమేష్ గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్, చాడ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడిచెడ్ సర్పంచ్ అశోక్‌రెడ్డికి ఘన సన్మానం

అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న మద్దూరి మల్లారెడ్డి, నాయిని యాదగిరి

గజ్వేల్, డిసెంబరు 15 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామ సర్పంచ్‌గా ఇటీవల భారీ మెజార్టీతో గెలుపొందిన అశోక్‌రెడ్డిని ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది అశోక్‌రెడ్డి పిడిచెడ్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు.

కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకే మద్దతు పలకాలి

జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు అభ్యర్థులకు మద్దతునిచ్చి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం రుస్తుంపేట్, మూసాపేట్, నాగులపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికల బరిలో నిలచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినట్లయితే పల్లెప్రగతి సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం, రుస్తుంపేట సర్పంచ్ అభ్యర్థి గుర్రాల లక్షీ ్మ అశోక్, సాయి చరణ్ గౌడ్, రవి యాదవ్ మోహన్దాస్ గౌడ్, ఆంజనేయులు మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోటీ అభ్యరులు స్నేహపూర్వకంగా ఉండాలి

-డిసిపి నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 15, ప్రభాతవార్త: స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు స్నేహపూర్వకంగా ఉండాలని మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తులెకలాన్ గ్రామంలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు మూడవ దశ సందర్భంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఓటర్లతో పాటు అన్ని రాజకీయపార్టీలకు చెందిన పోటీ అభ్యర్థులతో స్నేహపూర్వకంగా సమావేశమై,ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ప్రతి ఓటరు తమ విలువైన ఓటు హక్కును భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛాయుతంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ మొత్తం చట్టబద్ధంగా, నిస్పక్షపాతంగా, పారదర్శకంగా సాగేలా ఎన్నికల సిబ్బందికి, పోలీస్ శాఖకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు లేకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ,ఆదర్శప్రాయంగా నిర్వహించేందుకు అందరూ కలిసికట్టుగా సహకరించాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎసిపి రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మూడో విడత ఎన్నికల ప్రచారం

*** గ్రామాల్లో మొదలైన ప్రలోభాలకు తెర * నగదు, మద్యం పంపిణీ ఏర్పాట్లలో అభ్యర్థులు**
*** అభ్యర్థుల ప్రయత్నాన్ని తిప్పికొట్టే ప్రయత్నంలో పోలీస్, ఎన్నికల అధికారులు**

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 15, ప్రభాతవార్త గ్రామ పంచాయతీ మూడోవిడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికకు సర్పంచ్, వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేసిన 48 గంటల ముందే ప్రచారాన్ని ముగించారు. అయితే బుధవారం జరిగే సాధారణ ఎన్నికల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు కోహెడ, అక్కన్నపేట మండలాల్లోని మద్యం దుకాణాలను ఎక్సైజ్ అధికారులు సోమవారం సాయంత్రం 5 గంటలకే మూసివేయించారు.అంతకుముందే అభ్యర్థులు పెద్ద ఎత్తున మద్యం కొనుగోలుచేసి ఓటర్లకు పంచుతూ ప్రలోభ పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా హుస్నాబాద్ సిఐ కోండ్ర శ్రీనివాస్, ఎస్ఐలు పాకాల లక్ష్మారెడ్డి, పుల్ల అభిలాష్, చాతరాజు ప్రశాంత్‌తోపాటు ఎక్సైజ్ సిఐ పవన్ కుమార్‌రెడ్డి, దామోదర్, ఎన్నికల అధికారులు తనిఖీలు నిర్వహించడంతోపాటు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే హుస్నాబాద్ మండలంలోని మొత్తం 17 గ్రామాలలో 59 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా మూడు గ్రామాలకు ఏకగ్రీవం కాగా 35 వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. అక్కన్నపేట మండలంలో 38 గ్రామాలకు 119 మంది సర్పంచ్, 500 మంది వార్డు సభ్యులు బరిలో నిలవగా 6గ్రామాలు ఏకగ్రీవం కాగా అందులో 134 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యాయి. కోహెడ మండలంలో మొత్తం 27 గ్రామాలలో సర్పంచ్‌కు 89 మంది, వార్డు సభ్యులకు 511 మంది బరిలో నిలవగా రెండు గ్రామ పంచాయతీల సర్పంచ్‌లతో పాటు ఆయా గ్రామాలకు చెందిన 44 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మొత్తం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలలో ఏకగ్రీవమైన గ్రామాలు మినహాఇస్తే 267 మంది సర్పంచ్, 1272 మంది వార్డు సభ్యులకు బుధవారం పోలింగ్ జరగనుంది.

రఘునందన్‌రావును కలిసిన బిజెపి నేతలు

ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

మెదక్ ఎంపి రఘునందన్‌రావు

పాపన్నపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త : రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌చారి ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావును భాగ్యనగరంలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో ఉత్తమ ఫలితాలు కనబరచలేక పోయామని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో బిజెపి గుర్తుతో పోటీ ఉంటుందని, సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు. మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలు జెడ్పిటిసి స్థానం కైవసం చేసుకునే దిశగా బిజెపి నాయకులు పోరాటం చేయాలని దిశానిర్దేశం చేశారు. మండలంలో త్వరలో బిజెపిలోకి భారీగా చేరికలు ఉంటాయని బిజెపి మండలంలో బలోపేతమై తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గాజుల గూడెం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పుట్టల మల్లేశం ఎంపీ, మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో బిజెపిలో చేరగా ఆయన కండువనుకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఉపాధ్యక్షులు బాగేష్ మల్లేశం నాగభూషణం గౌస్, నాయకులు సాయిలు మురళిబాబు శంకరయ్య పాల్గొన్నారు.

హద్దు దాటొద్దు..హైరాన్ కావొద్దు : ఎస్ఐ

సిర్గాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త: ఈనెల 17వ తేదీన మండలంలో జరగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ మహేష్ అన్నారు. సోమవారం ఎస్ఐ మహేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో 163 భారతీయ నాగరిక సురక్షా సంహిత (144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుందని, నలుగురు కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండకూడదన్నారు. ఓటర్లను బెదిరించినా, భయపెట్టినా, ప్రలోభాలకు గురిచేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మూడవ విడత పంచాయితీ ఎన్నికలను పురస్కరించుకుని ఈ నెల 15వ తారీఖు సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ప్రచారం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. 5 గంటల తరువాత ప్రచారం నిర్వహిస్తే పంచాయితీ రాజ్ చట్టం-2018 ప్రకారం నేరం అవుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలోని మొబైల్ ఫోన్లు, అభ్యర్థుల చిహ్నాలు, పార్టీ రంగు కండువాలు, ఇతర ప్రచార సాధనాలు తీసుకుపోవద్దన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో గుంపులు, గుంపులుగా ఉండకూడదని, వాహనాలను 2వందల మీటర్ల దూరంలో రోడ్డు పక్కల పార్క్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 200 వందల మీటర్ల దూరంలో చిన్న టెంట్ వేసుకుని, 1 టేబుల్, 2 కుర్చీలు వేసుకుని ప్రతి అభ్యర్థి తరఫున ఓటర్ స్లిప్స్‌లు పంచుకోవచ్చని, అయితే అక్కడ పార్టీల గుర్తులు, పంప్లేట్స్, ఫెక్సీలు ఉండకుండా చూసుకోవాల్సి ఉంటుందన్నారు. 50వేల రూపాయల కంటే అధికంగా డబ్బులను తమ వెంట పెట్టుకుని ప్రయాణం చేయవద్దన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే 100కు లేదా హద్నూర్ పోలీసు ఠాణాకు సమాచారం అందచేయాలని సూచించారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక సంబరాలు, బాణసంచా, ర్యాలీలు, భారీ సమావేశాలు నిర్వహించేందుకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల ప్రశాంతంగా ముగిసేలా ప్రతి ఒక్కరు తమ వంతు సమకరించాలని ఎస్ఐ మహేష్ మండల ప్రజలకు సూచించారు.

షాద్‌నగర్ సింగిల్ విండో డైరెక్టర్ పదవికి రాజీనామా

చైర్మన్ బక్కన్నయాదవ్‌కు రాజీనామా పత్రాన్ని అందజేసిన సాంబ చెన్నకేశవులు

షాద్‌నగర్, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యుడుగా గెలిచి అనంతరం గ్రామ డిప్యూటీ సర్పంచుగా ఎంపికైన షాద్ నగర్ సింగిల్ విండో డైరెక్టర్ సాంబ చెన్నకేశవులు సోమవారం తన డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన సాంబ చెన్నకేశవులు తనకున్న మరో పదవిని రాజీనామా చేసి గ్రామ డిప్యూటీ సర్పంచ్ గా కొనసాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్‌కు కార్యాలయంలో కలిసి తన రాజీనామా పత్రాన్ని స్వయంగా అందజేశారు. గ్రామ పరిపాలన కోసం తనవంతు కృషిగా డిప్యూటీ సర్పంచ్ గా కొనసాగిపోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బక్కన్న యాదవ్ ఉప సర్పంచ్ సాంబ చెన్నకేశవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలకమర్రి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

సంగాపూర్ రోడ్డులో ఏర్పాటుచేసిన వైన్‌షాపులు

ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా వైన్‌షాపుల ఏర్పాటు ఆగలేదు

-అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులు చెత్తబుట్టలో వేసినట్టేనా?

-మద్యం వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు

గజ్వేల్, డిసెంబరు 15 (ప్రభాతవార్త): ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మద్యం దుకాణం ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరించినట్లుగా ఉందని, ప్రతినిత్యం ప్రజలు, విద్యార్థులు, ఆలయానికి వెళ్లే భక్తులతో పాటు సంగాపూర్ రోడ్డులో గ్రౌండ్‌కు వెళ్లే క్రీడాకారులు, ఉదయం వాకింగ్ చేసుకునే వాకర్స్ ఇలా నిత్యం జనసందోహం ఉండే సంగాపూర్ రోడ్డులో వైన్స్ ఏర్పాటుకు అనుమతివ్వడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంగాపూర్ రోడ్డులో వైన్స్ ఏర్పాటు చేయవద్దని గత నెల రోజుల క్రితం మానవ హక్కుల కమిషన్, ఎక్సైజ్ అధికారులకు, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత పలు శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించి ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టాందనే ఉద్దేశంతో వైన్స్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో నూతనంగా టెండర్లలో దక్కించుకున్న వైన్స్‌ను సంగాపూర్ రోడ్డులోని ఐటిసి కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేశారు. వైన్స్ ఏర్పాటుతో మందుబాబులు ఆ రోడ్డులో విచ్చలవిడిగా కనబడుతున్నారు. మద్యం సేవించిన మందుబాబులు వాహనాలను ఇష్టంవచ్చినట్లు రోడ్డుపై షికారు కొడుతున్నారు. వైన్స్ పక్కన పర్మిట్ రూం ఏర్పాటు చేయడంతో మందుబాబులతో సంగాపూర్ రోడ్డు కళకళలాడుతుంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా రూ.250 కోట్లతో ఎడ్యుకేషన్ హబ్‌ను నిర్మించారు. ఎల్‌కెజి నుండి పిజి వరకు చదివే విద్యార్థులు సంగాపూర్ రోడ్డులోనే ఎడ్యుకేషన్ హబ్‌కు వెళ్తారు. వైన్స్ ఏర్పాటు వల్ల ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజుల నుండి అధికారుల చుట్టూ వైన్స్ ఏర్పాటు చేయవద్దని తిరిగితే అక్కడే వైన్స్ ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో మద్యం సేవించి ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, అలాంటిది నిత్యం జనసందోహం ఉండే సంగాపూర్ రోడ్డులో వైన్స్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణదారులు, సంబంధిత అధికారులు కుమ్మక్కై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు స్థానిక మహిళలు, పలు యువజన సంఘాల నాయకులు, ఆలయ పురోహితులతో పాటు తదితరులు వైన్స్ ఏర్పాటు వద్దని ముక్తకంఠంగా వినతిపత్రం అందించారు. అయినా మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడంతోనే వైన్స్ ఏర్పాటు చేశారని, ఇప్పటికైనా అధికారులు పట్టణ శివారులో వైన్స్ ఏర్పాటు చేసేలా చూడాలని, అనుకోని సంఘటనలు జరిగితే అధికారులదే పూర్తి బాధ్యత అని పలువురు అంటున్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే

శివ్వంపేట, డిసెంబరు 15 (ప్రభాతవార్త) : గ్యారెంటీ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల్లో భాగంగా పిల్లుట్ల గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన చింత స్వామికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, నాయిని మురళీధర్‌రెడ్డి, కమ్మరి సురేష్, పిల్లి మధు, పిల్లి శివకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుతారెడ్డి

రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది కెసిఆర్ సర్కారే

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 15, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిస్తే నేటీ కాంగ్రెస్ సర్కార్ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ బలపరిచి గెలుపొందిన సర్పంచ్‌లను అభినందిస్తూ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ఆదర్శ గ్రామాలు..అవార్డుల పల్లెలుగా చేసుకున్నామన్నారు. రెండేళ్లలో రాష్ట్రానికి ఒక్క అవార్డు రాలేదన్నారు. అభివృద్ధిలో అవార్డులు సాధించడంలో పోటీపడాలని సూచించారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని తెలిపారు. కాలంకాకున్నా కాళేశ్వరం నీళ్లతో కాలువల్లో నీళ్లు వస్తున్నాయి అంటే కెసిఆర్ ఘనతేనని చెప్పారు. నియోజకవర్గంలో 91 గ్రామ పంచాయతీలకు 77 గ్రామ సర్పంచ్‌లను బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారని తెలిపారు.గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ఐక్యతతో కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో రెండు విడతలుగా జరిగిన పంచాయతీ పోరులు ప్రజలు బిఆర్ఎస్‌కే పట్టం కట్టారని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గొప్ప విజయం సాధించిందని ప్రజలు చూపిన అదరణ గొప్పదన్నారు.

చిన్నకోడూరు సర్పంచ్‌గా గెలుపొందిన ఇట్టబోయిన శ్రీనివాస్‌ను అభినందిస్తున్న హరీష్‌రావు

కొలహాలంగా హరీష్‌రావు క్యాంపు కార్యాలయం

సిద్దిపేట నియోజకవర్గంలోని 91 గ్రామ పంచాయతీలలో 77 గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్‌లు గెలుపొందడంతో జిల్లా కేంద్రంలోని హరీష్‌రావు క్యాంపు కార్యాలయం ఆది, సోమవారల్లో కోలహలంగా మారింది. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులుగా గెలుపొందిన నూతన సర్పంచ్‌లు క్యాంపు కార్యాలయానికి తమ తమ అనుచరులతో తరలివచ్చి ఆనందంతో హరీష్‌రావును కలిసి ఆత్మీయతను పంచుకున్నారు. నియోజకవర్గంలో గెలుపొందిన నూతన సర్పంచ్‌లను అభినందించి శాలువాలతో ఘనంగా సత్కారించారు.

మల్లన్న సన్నిధిలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

కొమురవెల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త : శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన ఉత్సవాలు మంగళవాద్య సేవ, వేదస్వస్తి, మహాగణపతి, శ్రీగౌరీ పూజ స్వస్తివాచనం, రక్షాబందనం వంటి ఆచారాలతో పూజలు నిర్వహించారు. అనంతరం జగద్గురు పంచాచార్యుల ఆధ్వర్యంలో పంచ కలశ స్థాపన, నాంధీ సమారాధన నిర్వహించారు. స్వామి వారికి పంచామృత, ఫల రస పంచామృతాది వివిధ ద్రవ్యాలతో ఏకాదశవార రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆవాహిత మంటప దేవతల ఆరాధనలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారికి పంచామృత, ఫల, రస పంచామృతాది సుగంధ విశేష ద్రవ్యాలతో మరోసారి ఏకాదశవార రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన చేశారు. కార్యక్రమంలో ఈవో టంకశాల వెంకటేశం, అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, శ్రీనివాస్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

కొమురవెల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం వద్ద శ్రీమకరజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మకరజ్యోతి సేవా సమితి అధ్యక్షుడు లింగంపల్లి లింగం, దొమ్మాట రమేష్‌గౌడ్ మాట్లాడుతూ కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల అయ్యప్పస్వాములు కలిసి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. త్వరలో ఆలయ నిర్మాణం పనులు పూర్తి చేస్తామన్నారు. ఈనెల 15 నుంచి జనవరి 15వరకు నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు అంబడిపల్లి వీరేశం, పోతుగంటి బాలరాజు, కోటి, బూరుగు శ్రీనివాస్, కొండ శ్రీను, నవీన్, వినయ్, చరణ్‌గౌడ్, స్వామి, సాయి, సందీప్,రాజు నవీన్, చరణ్ పాల్గొన్నారు.

కార్మికులకు అండ సిఐటియు జెండా

జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి

గజ్వేల్, డిసెంబరు 15 (ప్రభాతవార్త): కార్మికులకు అండగా సిఐటియు జెండా నిలుస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని వారి ఇంటిపై సతీమణి మనోహరితోకలిసి సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బండ్ల స్వామి మాట్లాడుతూ ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నారని, ఈ మహాసభల జయప్రదం కొరకు ప్రతి కార్మికుడు వారి ఇంటిపై సిఐటియు జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో నిర్వహించే మహాసభలలో పలు నిర్ణయాలు తీసుకొని వాటి అమలుకై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు కార్మికులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

నర్సాపూర్ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి

మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి, డిసెంబరు 15, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అందుకు ప్రజలు గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఆ పార్టీ

సాంస్కృతిక వేడుకలకు సిద్ధమైన కంది క్యాంపస్

కంది, డిసెంబరు 15, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కంది వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్‌లో ఈ నెల 16నుంచి 18వ తేదీవరకు అంతర్ కళాశాల క్రీడాపోటీలు, సాంస్కృతిక-సాహిత్య కార్యక్రమాలు నిర్వహించేందుకు క్యాంపస్ సిద్ధమయినట్లు కంది వ్యవసాయ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.స్వామి తెలిపారు. క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య, అతిథులుగా పిజెటియు పాలిటెక్నిక్స్ డైరెక్టర్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, వ్యవసాయ ఇంజినీరింగ్ ఆండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ రమణరావు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వేణుగోపాలరెడ్డిలు హాజరవుతున్నారన్నారు. క్రీడాపోటీల్లో 13కళాశాలల(పాలెం, జాగ్రియాల్, కంపాసాగర్, టోర్నాల, మల్తుమ్మెద, బసంత్‌పూర్ (బాయ్స్), సిరిసిల్ల, మధిర, జమ్మికుంట, రుద్రూరర్, జగిపేట(గర్ల్స్), నారాయణపేట, కంది వ్యవసాయ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యను అందుకుంటున్న 195 మంది క్రీడాకారులు (102మంది బాలికలు, 93మంది బాలురు) పాల్గొనిపోటీపడతారన్నారు. క్రీడాపోటీలతోపాటు వ్యాసరచన, ప్రసంగం, సోలో డాన్స్, గ్రూప్ డాన్స్, మోనో యాక్షన్, ఈకో రంగోలి, క్విజ్, కథారచన, స్కిప్పింగ్ తదితర సాంస్కృతిక-సాహిత్య కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా నగేష్ శెట్కార్ ప్రచారం

సర్పంచ్ అభ్యర్థుల ప్రచారంలో నగేష్‌కుమార్ శెట్కార్

మనూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మనూర్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో సర్పంచ్‌బరిలో ఉన్న అభ్యర్థులు తరపున ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజాళిక సంఘం మాజీసభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్ సోమవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మద్దతుదారులను సర్పంచ్‌లుగా ఎన్నుకుని గ్రామాభివృద్ధికి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రమైన మనూర్‌లో కాంగ్రెస్ మద్దతుదారు చీకుర్తి మీనాసతీష్‌కుమార్‌తోకలిసి నగేష్‌కుమార్ శెట్కార్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషి, మాజీ సర్పంచ్‌లు శిరూర్ సాయిలు, అంజయ్య, సంజీవ్‌కుమార్, మాజీ ఎంపిటిసి సభ్యుల ఫోరం అధ్యక్షులు, నాయకులు రవీందర్, మోహన్‌రెడ్డి, మారుతి, సాయిలు, కేతన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్

రామచంద్రాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను సోమవారం కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో నూతన విద్యుత్ స్తంభాలు అవసరమని, ప్రస్తుతం విద్యుత్ స్తంభాలు దూరదూరంగా ఉండటంతో సర్వీస్ వైరుకోసం ఇబ్బందులు పడాల్సివస్తుందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకుపోయారు. కాలనీ నుంచి విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. శానిటేషన్‌బృందం సక్రమంగా విధులు నిర్వహించడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు. వారంరోజుల్లో సిసిరోడ్డు, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ డిఈ కృష్ణవేణి, విద్యుత్‌లైన్ ఇన్స్పెక్టర్ బోగేష్, సానిటేషన్ సిబ్బంది, నాయకులు పీటర్, సామ్రాట్, సత్తయ్య, బసప్ప, చాకలి నర్సింహ, పవన్, తేజ, రాము, కాలనీవాసులు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ స్పీకర్‌ని కలిసిన సర్పంచ్, వార్డ్‌సభ్యులు



పద్మాదేవేందర్‌రెడ్డిని కలిసిన సర్పంచ్, వార్డు సభ్యులు

పాపన్నపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త:

మొదటివిడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కొత్తపల్లి గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కుమ్మరి పద్మాజగన్, వార్డ్‌సభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని సోమవారం వారినివాసం హైదరాబాద్ కొంపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి కొత్తపల్లి గ్రామసర్పంచ్ కుమ్మరి పద్మాజగన్‌ను, వార్డ్‌సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

స్టాంప్ పేపర్‌పై రూప్లతండా అభ్యర్థి ప్రచారం

స్టాంప్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారంచేస్తున్న భీంరావునాయక్

సిర్గాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

తనకు సర్పంచ్‌గా ఓమారు అవకాశం కల్పిస్తే పంచాయతీ చేపట్టే అభివృద్ధి పనులను 100 రూపాయల స్టాంప్ పేపర్‌పై రాసి మండల పరిధిలోని రూప్ల తండా సర్పంచ్ అభ్యర్థి భీంరావునాయక్ వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ప్రజలకు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒట్టి మాటలు వద్దని గట్టి మాటలతోనే ప్రచారం చేస్తూ గ్రామస్థులకు బాండ్ పేపర్‌పై హామీలు రాసి అందచేస్తూ, భీంరావునాయక్ ప్రచారంచేస్తున్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన

నారాయణఖేడ్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

నారాయణఖేడ్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు వారి హక్కులు, చట్టాలపై అధికారులు అవగాహన కల్పించారు. పిల్లలరక్షణ, భద్రత అంశాలు, బాల్యవివాహాలు, బాలల లైంగికవేధింపులు, బాలికల అక్రమ రవాణా, బాలకార్మిక నిర్మూలన, ఫైర్‌సేఫ్టీ విపత్తుల నుంచి జాగ్రత్తలు, సైబర్ క్రైం, సైబర్ బిల్లింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దాపూర్ అభివృద్ధికి కృషిచేస్తా

సదాశివపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల్లో పెద్దాపూర్ సర్పంచ్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి రంగన్ని మనిషాబాలరాజుగౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ సర్పంచ్ ఆమె మాట్లాడుతూ తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనను నమ్మి ఓటు వేసినందుకు అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. పెద్దాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి దిశవైపు తీసుకెళ్తానన్నారు. గెలుపొందిన సర్పంచ్‌ను పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సందీప్, వార్డ్ మెంబర్లు రాజు, శ్రీను, అనసూయ, కళావతి, సత్యనారాయణ, హైమద్, శ్రీకాంత్, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల డీలిమిటేషన్‌పై కమిషనర్‌కు బిఆర్ఎస్ వినతి

రామచంద్రాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త:

జిహెచ్‌ఎంసి వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) ను పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏర్పాడుతున్న ప్రజా సమస్యలపై సోమవారం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలసి జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్‌ను జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందచేశారు.

హైద్రాబాద్‌లోని జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం చీఫ్ సిటీ ప్లానర్, వార్డుల డీలిమిటేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌లను కలుసుకుని చర్చించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ డీలిమిటేషన్ గెజిట్ నోటిఫికేషన్‌తో పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏర్పడుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చామన్నారు. విద్యుత్‌నగర్ కాలనీ రెండు డివిజన్లుగా విభజిస్తుండటంతో కలిగే ఇబ్బందులు, వెలిమెల గ్రామాన్ని తెల్లాపూర్ డివిజన్‌లో చేర్చాల్సిన అవసరం, బొల్లారం ప్రాంతాన్ని శేరిలింగంపల్లి జోన్‌లో కొనసాగించాలని వివరించామన్నారు. అమీన్‌పూర్‌ను 4 డివిజన్లుగా



జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

పునర్విభజించాలని, తెల్లాపూర్-ముత్తంగి ప్రాంతాలను జనాభా దృష్ట్యా నాలుగు డివిజన్లుగా చేయాలని, పాత ఎంఐజి-1800 హౌజింగ్ కాలనీని నల్లగండ్ల డివిజన్‌లో చేర్చాలన్నారు. జిపి కాలనీ అనే కొత్త డివిజన్ పేరును పటాన్‌చెరు డివిజన్‌కు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. తమ వినతికి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పిటిసి సభ్యులు బాల్‌రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు, అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో 13 డివిజన్‌లు ఏర్పాటు చేయండి

-కమిషనర్‌కు ఎమ్మెల్సే అంజిరెడ్డి వినతి

జిహెచ్‌ఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న అంజిరెడ్డి

రామచంద్రాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త:

పటాన్‌చెరు నియోజకవర్గంలో 13 డివిజన్లు ఏర్పాటు చేయాలని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి జిహెచ్‌ఎంసి కమిషన్ ఆర్వీ కర్ణన్ సోమవారం కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ డివిజన్‌ల విభజన ఆశాస్త్రీయంగా జరిగిందని ఆరోపించారు. జిహెచ్‌ఎంసిలో విలీనంచేసిన పటాన్‌చెరు నియోజకవర్గంలోని పలు మున్సిపాలిటీలను డివిజన్లుగా విభజించే క్రమంలో అనేక లోటుపాట్లు దొర్లాయని, లోటుపాట్లను పరిష్కరించి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలన్నారు. అమీన్‌పూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీలు, పటాన్‌చెరులోని ఆయా డివిజన్‌లపై కమిషన్‌కు సవివరంగా వివరించి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించామన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, బొల్లారం అధ్యక్షులు కొత్వాల్ ఆనంద్ కృష్ణరెడ్డి, అమీన్‌పూర్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు, నాయకులు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి-అభివృద్ధి చేస్తా

-వంగ్దాల్‌లో బిజెపి సర్పంచ్ అభ్యర్థి బేగరి పాండు

ప్రచారం చేస్తున్న బిజెపి మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి బేగరి పాండు

సిర్గాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

గ్రామసర్పంచ్‌గా తనకు ఓమారు అవకాశం కల్పిస్తే, గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి చూపిస్తానంటూ మండల పరిధిలోని వంగ్దాల్ గ్రామ పంచాయతీకి బిజెపి మద్దతుతో పోటీచేస్తున్న సర్పంచ్ అభ్యర్థి బేగరి పాండు గ్రామస్థులకు హామినిస్తూ తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి తనకు అవకాశం కల్పించాలని వినతిచేస్తున్నారు.

హద్దు దాటితే ఉపేక్షించేది లేదు

-కల్హేర్ ఎస్ఐ రవిగౌడ్

కల్హేర్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

ఈ నెల 17వ తారీఖున మండలంలో జరుగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు మండల ప్రజలు తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందని కల్హేర్ ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. సోమవారం ఎస్ఐ రవిగౌడ్ ఒకప్రకటన విడుదలచేశారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో 163 భారతీయ నాగరిక సురక్షా సంహిత(144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుందని, నలుగురు కంటె ఎక్కువ మంది గుమికూడి ఉండకూడదన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని ఈనెల 15వతారీఖు సాయంత్రం 5గంటలవరకు మాత్రమే ప్రచారం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ తరువాత ప్రచారం నిర్వహిస్తే పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం నేరమని అన్నారు.

కాంగ్రెను నిలదీద్దాం-బిఆర్ఎస్‌ను గెలిపిద్దాం

-పంచాయతీ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ఎర్రబోగడాలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

నాగల్‌గిద్ద, డిసెంబరు 15, ప్రభాతవార్త:

పంచాయతీల్లో బిఆర్ఎస్ మద్దతుదారులను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని ఆయాగ్రామాల్లో పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని కరస్‌గుత్తి, గూడూర్, శ్యామానాయక్‌తండా, ఎర్రబోగడ, శేరిదామర్‌గిద్ద, రేఖ్యనాయక్‌తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారంటీల గురించి నిలదీయాలని సూచించారు. అధికార పార్టీలతోనే అభివృద్ధి సాధ్యమంటూ ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులకు ఓట్లతో గుణపాఠం చెప్పాలని సూచించారు. బిఆర్ఎస్‌మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డుసభ్యులుగా గెలిపించుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పండరి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు రఫీక్, బిఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, కళ్యాణ్‌రావుపాటిల్, నర్సారెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థులు పాల్గొన్నారు.

లేబర్ పాలసీని ఉపసంహరించుకోవాలి

-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

సమావేశంలో మాట్లాడుతున్న చుక్క రాములు

చౌటకూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త:

సిఐటియు18వ అఖిలభారత మహాసభలను జయప్రదంచేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సూచించారు. సోమవారం మండలపరిధిలోని ఎబిఎన్ బేవ్ (సిబిఎల్) పరిశ్రమలో నిర్వహించిన అభినందన సభ, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లేబర్‌పాలసీని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. డిసెంబరు 31, జనవరి 1,2,3, 4వ తేదీలలో విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ మహాసభలను విజయవంతంచేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు సంగారెడ్డి అధ్యక్షులు కామ్రేడ్ బీరం మల్లేశం, ఉపాధ్యక్షులు పి.భాగారెడ్డి, యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న, యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

మండలంలో ఊపందుకున్న బిఆర్ఎస్ ప్రచారం

సిర్గాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 17న జరుగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని బిఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. మండల పరిధిలోని ఉజలంపాడ్‌లో బిఆర్ఎస్ మద్దతుదారు కోతే పద్మజ సంజీవరెడ్డి తనకు ఓ మారు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని హామినిచ్చారు.

పరిశ్రమల పేరుతో రైతుల గొంతు కోస్తున్న వైనం

-కట్టుకాలువ కూల్చివేతతో గుమ్మడిదలలో ప్రమాదంలో 10వేల ఎకరాల సాగు

ఎర్ర చెరువులోకి నీరు వచ్చే కాలువల

గుమ్మడిదల, డిసెంబరు 15, ప్రభాతవార్త:

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో స్మాల్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు చేపడుతున్న భూమి అభివృద్ధి పనులు ఇప్పుడు రైతుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. 109 సర్వే నెంబర్‌కు ఆనుకుని ఉన్న ఎర్రచెరువుకు వర్షాకాలంలో నీరు చేరేందుకు కీలకంగా ఉన్న కట్టు కాలువ-చెక్ డ్యామ్‌ను ఎలాంటి అనుమతులు లేకుండానే కూల్చివేసి, భూమి లెవెలింగ్ పనులు జరపడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఈ ఎర్ర చెరువు గొలుసుకట్టుగా గుమ్మడిదల మొదలుకొని వీరన్నగూడెం, బొంతపల్లి, జిన్నారం, గ్రామాలు వ్యవసాయం మీద ఆధారపడి కింద భాగంలో ఉన్న సుమారు 10,000 ఎకరాల వ్యవసాయ భూములు సాగు అవుతున్నాయి. చెరువుకు నీరు చేరే మార్గాన్ని మూసివేయడం అంటే రైతుల గొంతు నొక్కినట్టేనని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడినా నీరు చెరువుకు చేరదు. చెరువు ఎండిపోతే మా పంటలు ఎక్కడికి పోవాలి? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు, చెరువుల సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ జలవనరులపై దాడి జరగడం వెనుక ఎవరి అనుమతులు ఉన్నాయి? మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు ఈ వ్యవహారంపై ఇప్పటివరకు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అభివృద్ధి పేరుతో వ్యవసాయాన్ని, నీటి వనరులను నాశనంచేస్తే రాబోయే రోజుల్లో గుమ్మడిదల ప్రాంతం తీవ్ర నీటి సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, పంట నష్టాలతో అల్లాడే పరిస్థితి తప్పదని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. తక్షణమే ఈ అక్రమభూమి అభివృద్ధి పనులను నిలిపివేసి, కూల్చివేసిన కట్టు కాలువ-చెక్ డ్యామ్‌ను పునర్నిర్మించి ఎర్రచెరువును రక్షించాలని రైతులు, ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పరిశ్రమల కోసం రైతుల బతుకులను బలి ఇస్తారా? లేక జలవనరులను కాపాడుతారా? ఇదే ప్రశ్న గ్రామాలలోని ప్రజలు, రైతులకు ఆందోళనకు గురిచేస్తుంది. ఇప్పటికైనా ఎర్రచెరువుకు నీరువచ్చే కట్టుకాలువ మునుపటిలా వదిలేసి మిగిలిన భాగాన్ని చిన్న పరిశ్రమలకు ఏర్పాటు చేసుకోవాలని కోరుచున్నారు.

మొగుడంపల్లి మండలంలో కాంగ్రెస్ జోరు

-14 స్థానాల్లో కాంగ్రెస్ సర్పంచ్‌ల విజయం

జహీరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు ఈ నెల 14వ తేదీన జరిగిన 2వ విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జోరు అందుకుంది. మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా మండలపరిధిలోని మిర్జంపల్లితండా, హరిచంద్ర నాయక్‌తండా, పడియాలతండా, మన్నాపూర్ పంచాయతీలు ఏకగ్రీవంగా కాగా, 14న 18 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు జరిగిన 18పంచాయతీలలో 14స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు, 7 స్థానాల్లో బిఆర్ఎస్, ఔరంగనగర్ పంచాయతీలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్‌లుగా విజయం సాధించారు. మండల కేంద్రమైన మొగుడంపల్లి పంచాయతీలో రాజు (కాంగ్రెస్), గౌసాబాద్‌లో అనసూయ (కాంగ్రెస్), అసద్‌గంజ్‌లో నస్రీన్‌ఫాతిమా(కాంగ్రెస్), ఖాంజమాల్‌పూర్‌లో బ్రహ్మానందరెడ్డి(కాంగ్రెస్), సజ్జారావుపేటతండాలో లక్ష్మీబాయి(కాంగ్రెస్), మాడ్గి అర్షద్ జమా(కాంగ్రెస్), చున్నంబట్టితాండాలో గోవింద్(కాంగ్రెస్), గౌసాబాద్‌తండాలో నారరాయణ(కాంగ్రెస్), జాంగారిటోలీతండాలో రుక్కిబాయి(కాంగ్రెస్), రాయిపల్లితండాలో పావయ్య(కాంగ్రెస్), హరిశ్చందర్ నాయక్‌తండాలో అరుణాజ్యోతి(కాంగ్రెస్), మిర్జంపల్లిలో సుభాష్‌రాథోడ్ (కాంగ్రెస్), మన్నాపూర్‌లో రుక్కిబాయి(కాంగ్రెస్), గొడిగార్‌పల్లిలో వార్ల ప్రభావతి(కాంగ్రెస్), గోపన్‌పల్లిలో ఈశ్వర్(బిఆర్ఎస్), జాడిమల్కాపూర్‌లో బంగారి రాజు(బిఆర్ఎస్), విఠ్ఠనాయక్‌తండాలో జావిద్ చందర్ (బిఆర్ఎస్), పడయాల్‌తండాలో వానునాయక్(బిఆర్ఎస్), ధనసిరిలో లక్ష్మి(బిఆర్ఎస్), ఇప్పెపల్లిలో కవిత(బిఆర్ఎస్), గుడుపల్లిలో సుదర్శన్ రెడ్డి(బిఆర్ఎస్), ఔరంగనగర్‌లో జావిద్(స్వతంత్ర)లు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

వాసర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

సిర్గాపూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వాసర్ గ్రామంలో కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి బిరాధర్ హనుమంతు ఇంటింటికి వెళ్లి తనకు సర్పంచ్‌గా ఓ మారు అవకాశం కల్పించాలని ప్రచారం చేస్తున్నారు. తనకు మద్దతు పలికి సర్పంచ్‌గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి బ్రహ్మరథం

-ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి...

నారాయణఖేడ్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్, బానాపూర్, సత్యగామా, జుక్కల్, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నందుకు మండల ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను పెద్ద మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తిచేశారు. అనంతరం అనంతసాగర్ గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఈర సంగారెడ్డి ముబిన్, బాబుమియా, అహ్మద్ అలీ, మోహన్‌లాల్, సుమారు 50మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డుసభ్యులు గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్యగామను అభివృద్ధి చేసుకోండి

-బిజెపి లీడర్లు సంగప్ప, రాణి రుద్రమ

ప్రచారంలో మాట్లాడుతున్న నాయకులు

నారాయణఖేడ్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

సత్యగామ గ్రామ సర్పంచిగా ప్రజాసేవకుడు బాయిని శ్రీనివాస్‌ను గెలిపించుకుని సత్యగామ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు జన్వాడే సంగప్ప, రాణి రుద్రమ అన్నారు. సోమవారం గ్రామంలో వివిధ వార్డులలో సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్‌తో కలిసి ప్రచారంనిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నుంచి 14వ కమిషన్ ద్వారా వచ్చే నిధులతోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని రెండుసంవత్సరాలు నుండి సర్పంచ్ ఎలక్షన్లు జరగకపోవడంతో నిధులు నిలిచిపోయానని తద్వారా అభివృద్ధి కుంట